నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పెద్దపల్లి/ కమాన్‌పూర్/ ధర్మారం, ఏప్రిల్12: పెద్దపల్లి పట్టణం (గుండమ్మ కట్ట), రంగంపల్లి 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతుల దృష్ట్యా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ పెద్దపల్లి సహాయక డివిజనల్ ఇంజినీర్ (ఆపరేషన్) ఎం సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్, విద్యుత్ లైన్ల మరమ్మతుల వల్ల పెద్దపల్లి, రంగంపల్లి, చందపల్లి, నిట్టూర్, నిమ్మనపల్లి, పెద్దబొంకుర్, పెద్దకల్వలలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

- కమాన్‌పూర్ మండలంలోని కమాన్‌పూర్, గుండారం, రాజాపూర్, జూలపల్లి, పెంచికల్‌పేట, సిద్ధిపల్లె గ్రామ పంచాయతీల్లో శనివారం ఉదయం 7 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ రాజేంద్ర కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారులు గమనించాలని కోరారు.
- ధర్మారం సబ్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం, ఖిలావనపర్తి, రచ్చపల్లి సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఆయా సబ్ స్టేషన్ల ఏఈలు ఎండీ ఖాసీం, సురేశ్ శుక్రవారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

మహనీయుల స్ఫూర్తిని చాటడమే లక్ష్యం

మంథని, ఏప్రిల్ 12: అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అనేక త్యాగాలు చేసిన మహనీయుల స్ఫూర్తిని చాటి చెప్పడమే తమ లక్ష్యమని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్, బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధూకర్ పేర్కొన్నారు. మహనీయుల స్ఫూర్తి దీక్షలో భాగంగా బహుజన సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు తగరం శంకర్‌లాల్‌తో కలిసి ముంబైలోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నివాసమైన రాజగృహను సందర్శించారు. రాజగృహతో పాటు అంబేద్కర్ సమాధి(చైత్య భూమి)ని సైతం సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ మాట్లాడుతూ.. ఏడాది క్రితం మహనీయుల మాస ఉత్సవాల సందర్భంగా అనేక మంది మహనీయుల జన్మ స్థలాలు సందర్శించి వారి చరిత్రను తెలుసుకున్నట్లు చెప్పారు. మహనీయుల చరిత్ర తెలుసుకుంటేనే బాగుపడుతామన్నారు. ఇప్పటికే జ్యోతిబా పూలే, కొమ్రం భీం, సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్, చాకలి ఐలమ్మ లాంటి మహనీయుల జన్మ స్థలాలు, పుణ్య స్థలాలు సందర్శించామని, వారి చరిత్రను సైతం నియోజకవర్గ ప్రజలకు చాటి చెప్పామని పేర్కొన్నారు. మహనీయుల చరిత్ర తెలుసుకోకపోతే చరిత్రహీనులుగా మిగిలిపోతామని, బానిస బతుకులే దక్కుతాయని తెలిపారు.

- జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్
- ముంబైలోని రాజగృహ సందర్శన

అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జడ్పీ చైర్మన్ మధూకర్

నేటి నుంచి బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

గోదావరిఖని, ఏప్రిల్ 12: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపే లక్ష్యంగా రామగుండం మాజీ శాసన సభ్యుడు, పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో శనివారం నుంచి డివిజన్ స్థాయి సమావేశాలు, ఇంటింటి ప్రచారం చేపట్టాలని నిర్ణయించారు. ఈ నెల 13 నుంచి మే 11వ తేదీ వరకు సమావేశాలు జరుగనున్నాయి. పార్టీ కార్యకర్తలు, నాయకులు విధిగా పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. ఈ నెల 13వ తేదీన 9, 12వ డివిజన్‌లో సమావేశాలు, 14న 5వ డివిజన్, బసంత్‌నగర్, 16న 1వ, 4వ డివిజన్లతోపాటు లింగాపూర్, 17న పాలకుర్తి, 18న 17, 18, 19వ డివిజన్లు, 19న 2, 8వ డివిజన్లు, పెద్దంపేట, 20న 14, 37వ డివిజన్లతోపాటు తక్కళ్లపల్లి, 21న 13, 49వ డివిజన్లు, అంతర్గాం, 22న 7, 27వ డివిజన్లు, కొత్తపల్లి, 23న 15, 16వ డివిజన్లు విలేజి అంతర్గాం, 24న 3, 26వ డివిజన్లు, రామారావుపల్లి, 25న 36, 35వ డివిజన్లు, గోలివాడ, 26న 41, 40వ డివిజన్లు, పుట్నూరు, 27న 45, 46వ డివిజన్లు, మున్మూరు, ఎల్లంపల్లి, 28న 42, 43వ డివిజన్లు, గుడిపల్లి, జయ్యారం, 29న 6, 25వ డివిజన్లు, బ్రాహ్మణపల్లి, 30న 10, 11వ డివిజన్లు, కుక్కలగూడురు, ఏప్రిల్ 1న 20, 22, 21వ డివిజన్, 2న 33, 22వ డివిజన్లు, ఆకెనపల్లి, 3న 31, 30వ డివిజన్లు, వేంనూరు, 4న 39, 38వ డివిజన్లు, సోమనపల్లి, 5న 28, 29వ డివిజన్లు, పొట్యాల, 6న గుంటూరుపల్లి, ఎల్కలపల్లి, 34వ డివిజన్, 7న 48, 47వ డివిజన్లు, ఎగ్లాస్‌పూర్, 8న 23, 50వ డివిజన్లు, మద్దిర్యాల, 9న విసంపేట, 24వ డివిజన్, 10న కుందనపల్లిలో సమావేశాలు, ప్రచార కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

ఎక్స్‌టర్నల్ పోస్టుల భర్తీలో అవకాశం కల్పించండి

గోదావరిఖని, ఏప్రిల్ 12: సింగరేణి యాజమాన్యం ఇటీవల విడుదల చేసిన ఉద్యోగ నోటిఫికేషన్లలో జేఎంఈటీ-100 ఎక్స్‌టర్నల్ పోస్టుల భర్తీలో తమకు అవకాశం కల్పించాలని సీసీసీ సింగరేణి పాలిటెక్నికల్ కళాశాల మైనింగ్ విద్యార్థులు కోరారు. ఈ మేరకు సంస్థ సీఎండీని కలిసి విన్నవించారు. తమ మైనింగ్ డిప్లొమా ఫైనల్ సెమిస్టర్ చదువుతున్నామని, ఒరిజినల్ సర్టిఫికెట్స్ జూలైలో యూనివర్సిటీ నుంచి వెలువడుతాయని, ఈ నోటిఫికేషన్ ద్వారానే తాము దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311823-All

★Wanted interior site supervisor with 2-3 years experience to work at Raja Theatre, Karimnagar Contact no. 8121021251, hr.corp@asiancinemas.in
NT-mb swamy

FINANCIAL SERVICES

★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.
NT-311979_All

CHANGE OF NAME

★I, PUJA BHANWARLAL RINWA, R/o. 1-5-287, Kaman road, Karimnagar, TS, Have changed my name as PUJA NIKUNJ VYAS, W/o. NIKUNJ VYAS
NT-311984

★I, PRIYA RAMAVTAR JOSHI, R/o. 1-5-287, Kamanroad, Karimnagar, TS, Have changed my name as PRIYA VYAS, W/o. ABHISHEK VYAS
NT-311984

★Maggidi Madhukar S/o. Maggidi Eshwara Chary, H.No. 1-1-53/27, Chilukawada Town & Mandal, Jagitiyal Dist, my Name was changed as Maggidi Likhith S/o Maggidi Eshwara Chary.
NTK-311160

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

వైద్యకళాశాలకు దేహదానం

కాల్వశ్రీరాంపూర్, ఏప్రిల్12: మండలంలోని పందిల్ల గ్రామానికి చెందిన ఇల్లందుల శాంతయ్య గౌడ్(85) మృతి చెందగా పార్థివ దేహాన్ని అతడి కుటుంబ సభ్యులు కరీంనగర్‌లోని ప్రతిమ వైద్య కళాశాలకు అప్పగించి ఆదర్శంగా నిలిచారు. సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి భీష్మాచారి ఆధ్వర్యంలో ఓదెల, కాల్వశ్రీరాంపూర్ మండలాల్లో నేత్ర, అవయవ, దేహదానాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన సందర్భాల్లో శాంతయ్యతో పాటు కుటుంబ సభ్యులు ఆరు నెలల క్రితమే స్పందించి అంగీకారం ప్రకటించారు. కాగా, గురువారం రాత్రి శాంతయ్య మరణించగా మృత దేహాన్ని మెడికల్ కాలేజీకి దానం చేయడానికి బాధిత కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు. భీష్మాచారి ఆధ్వర్యంలో మృతదేహాన్ని మెడికల్ కాలేజీకి అప్పగించారు. కుటుంబ సభ్యులకు మెడికల్ కాలేజీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ సభ్యులు క్యాతం మల్లేశం, వేణు, వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ రావి సదానందం తదితరులు పాల్గొన్నారు.

మృతదేహాన్ని మెడికల్ కళాశాలకు తీసుకెళ్తున్న సిబ్బంది; ఇన్‌సెట్‌లో శాంతయ్యగౌడ్(ఫైల్)

పెరిక సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధిగా సతీశ్

ఓదెల, ఏప్రిల్ 12: ఓదెలకు చెందిన అల్లం సతీశ్‌ను పురిగిరి క్షత్రియ పెరిక యువజన సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించినట్లు ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి జయప్రకాశ్ ఒక ప్రకటనలో తెలిపారు. తన నియామకానికి సహకరించిన వారికి అల్లం సతీశ్ కృతజ్ఞతలు తెలిపారు. పెరిక సంఘ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. కాగా, సతీశ్ నియామకంపై పలువురు పెరిక సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

సతీశ్‌కు నియామక పత్రాన్ని అందజేస్తున్న జయప్రకాశ్

సింగరేణి ఆర్జీ-3లో ఎస్టేట్ జీఎం పర్యటన

రామగిరి, ఏప్రిల్ 12: సింగరేణి ఆర్జీ-3 ఏరియాలో కార్పొరేట్ ఎస్టేట్ జీఎం బండి వెంకటయ్య శుక్రవారం పర్యటించారు. డివిజన్‌లో భూ సేకరణపై అధికారులతో చర్చించారు. రత్నాపూర్, పన్నూరు, బిట్టుపల్లి ప్రాంతంలోని ఆర్ అండ్ ఆర్ సైట్ పనులను పరిశీలించారు. ఆయన వెంట ఎస్టేట్ ఆఫీసర్ కనవేన ఐలయ్య, శ్రీనివాస్, డిప్యూటీ మేనేజర్ కోల శ్రీనివాస్, జూనియర్ ఎస్టేట్ ఆఫీసర్ శ్యామల ఉన్నారు.

అంబేద్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలి

రామగిరి, ఏప్రిల్ 12: మండలంలోని సెంటినరీకాలనీలో గల రాణీ రుద్రమదేవి స్టేడియంలో ఈ నెల 14న సింగరేణి యాజమాన్యం, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగే అంబేద్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆర్జీ-3 కన్వీనర్ బత్తుల శంకర్, కనుకంట్ల బాణేశ్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఇరుగురాల శ్రీనివాస్ కోరారు. కార్మికులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని పిలుపునిచ్చారు.

రెడ్డి సంఘం నూతన కార్యవర్గం

జ్యోతినగర్, ఏప్రిల్ 12: ఎన్టీపీసీ పట్టణ రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. సంఘం పట్టణాధ్యక్షుడిగా మోగుసాల రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కొరండ్ల జనార్దన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా ముదిగంటి కృష్ణారెడ్డి, కోశాధికారిగా గుడిపాటి తిరుపతిరెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా జన్నుపెల్లి కృష్ణారెడ్డి ఎన్నికయ్యారు. ఇక్కడ సంఘం గౌరవాధ్యక్షుడు బక్కారెడ్డి, కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ కోసన రాఘవరెడ్డి, దొండపాటి మల్లారెడ్డి, కాంతాల శ్రీనివాస్‌రెడ్డి, కార్పొరేటర్ రమణారెడ్డి, వెంకటరెడ్డి, సత్యనారాయణరెడ్డి, విజేందర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

సదయ్యకు జాతీయ పురస్కారం

అవార్డును స్వీకరిస్తున్న ఏగోలపు సదయ్యగౌడ్

సుల్తానాబాద్, ఏప్రిల్ 12 : సుల్తానాబాద్ పట్టణానికి చెందిన ఏగోలపు కుమార్‌గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు ఏగోలపు సదయ్య గౌడ్ కళానిలయం కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ తరపున జాతీయ ఉగాది నంది పురస్కారాన్ని అందుకున్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో 20 ఏళ్లుగా చేస్తున్న సామాజిక సేవలకు గానూ ఆయనను ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. శ్రీకోధి నామ సంవత్సర ఉగాది వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా హాజరైన మాజీ డీసీపీ సుంక సత్యనారాయణ, వంశీ ఆర్ట్స్ అధ్యక్షుడు డాక్టర్ వంశీరామరాజు, సినీ నిర్మాత డాక్టర్ బద్రీనాథ్, కేరళ అస్ట్రాలజర్ శివ నరసింహన్, బిగ్‌బాస్ ఫేమ్ అనిల్ రాథోడ్ సదయ్యకు నంది అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాను చేస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డును అందించిన ఆర్గనైజేషన్ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్సీ కమిషన్ సభ్యుడిని సన్మానించిన టీబీజీకేఎస్

ఎస్సీ కమిషన్ సభ్యుడిని సన్మానిస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

జ్యోతినగర్, ఏప్రిల్ 12: జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడిగా ఇటీవల నియమితులైన వడ్డెపల్లి రాంచందర్‌ను ఎన్టీపీసీలో టీబీజీకేఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం టౌన్‌షిప్‌లోని వీఐపీ గెస్ట్‌హౌస్‌లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం స్టీరింగ్ కమిటీ రాష్ట్ర చైర్మన్ మిర్యాల రాజిరెడ్డి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసిన నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంఘం స్టీరింగ్ కమిటీ రాష్ట్ర చైర్మన్ రాజిరెడ్డి మాట్లాడుతూ, సింగరేణి గని కార్మికుడి బిడ్డ వడ్డెపల్లి రాంచందర్ జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు కావడం సింగరేణి కార్మికులకు గర్వకారణమన్నారు. బొగ్గు పరిశ్రమలో పనిచేసే దళితులకు రోస్టర్ విధానం, రిజర్వేషన్ పాలసీ సక్రమంగా అమలయ్యేలా అధికారులను ఆదేశించాలని కమిషన్ సభ్యుడిని కోరారు. ఇక్కడ టీబీజీకేఎస్ నాయకులు నూనె కొమురయ్య, మాదాసు రామమూర్తి, పర్లపల్లి రవి, వడ్డెపల్లి శంకర్ ఉన్నారు.

ఎస్ఐకి తప్పిన ప్రమాదం

ముత్తారం, ఏప్రిల్ 12: మండలంలోని కేశన్ పల్లి గ్రామం వద్ద ట్రాక్టర్ బోల్తాపడిన ఘటనలో ఎస్ఐ మధుసూదన్ రావుకు త్రుటిలో ప్రమాదం తప్పింది. వివరాలు ఇవి.. సిమెంట్, ఇనుప రాడ్ల లోడ్‌తో కమాన్‌పూర్ మండలం బేగంపేట నుంచి ముత్తారం మండల కేంద్రానికి బయలుదేరిన ఏపీ 15 టీఏ 3248 నంబరు గల ట్రాక్టర్, కేశనపల్లి మూలమలుపు వద్ద బస్‌ను ఓవర్ టేక్ చేయబోయి అదుపు తప్పి బోల్తా పడింది. అదే సమయంలో ముత్తారం నుంచి గోదావరిఖనిలో రామగుండం పోలీస్ కమిషనర్ సమావేశానికి హాజరయ్యేందుకు ముత్తారం ఎస్ఐ ఏ మధుసూదన్ రావు పోలీస్ వాహనంలో వెళ్తుండగా ట్రాక్టర్‌లోని ఇనుప రాడ్లు పోలీస్ వాహనానికి తాకడంతో వాహనం అద్దాలు పగిలిపోయాయి. ఎస్ఐ మధుసూదన్ రావు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి త్రుటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు.

సెక్యూరిటీ గార్డు అనుమానాస్పద మృతి

జ్యోతినగర్, ఏప్రిల్ 12: ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లో శుక్రవారం ఎం రంగనాయకులు(56) అనే ప్రైవేటు సెక్యూరిటీగార్డు తన క్వార్టర్‌లో అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. రెండు నెలల క్రితం ఆంధ్రప్రదేశ్‌లోని గిద్దలూరు నుంచి ఎన్టీపీసీకి వచ్చిన అతడు, సెక్యూరిటీ సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. అతడికి కేటాయించిన కంపెనీ క్వార్టర్‌లో ఒంటరిగానే ఉంటున్నాడు. రెండోషిఫ్ట్ విధులకు హాజరు కావాల్సిన రంగనాయకులు, క్వార్టర్‌లో మృతిచెంది కనిపించాడు. గుండెపోటుతో మృతిచెందినట్లుగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్‌కిరణ్ ఘటనా స్థలానికి చేరుకొని కేసు విచారణ చేపట్టారు.

అభివృద్ధికి చిరునామా వినోద్‌కుమార్

కాచిరెడ్డిపల్లిలో ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న డాక్టర్ మాధవి

గంగాధర, ఏప్రిల్ 12: కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి బోయిన పల్లి వినోద్‌కుమార్ చిరునామాగా నిలుస్తారని ఆయన సతీమణి డాక్టర్ మాధవి పేర్కొన్నారు. మండలంలోని కురిక్యాల, నాగిరెడ్డిపూర్, కాచిరెడ్డిపల్లి గ్రామాల్లో శుక్రవారం ఆమె వినోద్‌కుమార్ తరపున ఉపాధి హామీ కూలీలతో ముఖాముఖి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ మాధవి మాట్లాడుతూ, ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే ప్రజా సమస్యలపై పార్లమెంట్‌లో తన గళాన్ని వినిపిస్తారని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధనలో కేసీఆర్ వెంట నడిచిన గొప్ప నాయకుడు వినోద్‌కుమార్ అని కొనియాడారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజల సమస్యలపై వినోద్‌కుమార్‌కు సంపూర్ణ అవగాహన ఉందన్నారువచ్చే ఎన్నికల్లో వినోద్‌కుమార్‌ను ఆశీర్వదించి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, మాజీ ఎంపీపీ సత్తినేని భాగ్యలత, నాయకులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు వెళ్తూ.. మృత్యు ఒడికి

ఘటనా స్థలంలో ప్రశాంత్ మృతదేహం, బైక్, లారీ

- లారీ, బైక్ ఎదురెదురుగా ఢీకొని యువకుడి దుర్మరణం
- పెద్దపల్లి మండలం రాఘవాపూర్‌లో ప్రమాదం
- కొడుకు మృతితో తల్లిదండ్రులకు తీరని దుఃఖం

పెద్దపల్లిరూరల్, ఏప్రిల్ 12: 'అమ్మా.. నేను పని కోసం హైదరాబాద్‌కు వెళ్తున్న అని చెప్పి బైక్‌పై వెళ్లిన యువకుడు మృత్యు ఒడికి చేరాడు. పెద్దపల్లి మండలం రాఘవాపూర్ శివారులో కారును ఓవర్ టేక్ చేయబోయి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొని దుర్మరణం పాలయ్యాడు. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం..8ఇంక్లైన్ కాలనీకి చెందిన బొజ్జ వసంత, పోచం దంపతులకు కొడుకు ప్రశాంత్(24), బిడ్డ శ్రీలత. పోచం లారీ డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ప్రశాంత్ శుక్రవారం ఉదయం పని కోసం హైదరాబాద్‌కు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి బైక్‌పై 8ఇంక్లైన్ కాలనీ నుంచి బయల్దేరాడు. ఈ క్రమంలో పెద్దపల్లి మండలం రాఘవాపూర్ శివారులోని చెరుకుగడ్డ సమీపంలోని కల్వర్ట్ వద్ద ముందు వెళ్తున్న కారును ఓవర్‌టేక్ చేయబోయి పెద్దపల్లి నుంచి మంథని వైపు వస్తున్న ఇటుకబట్టీల లారీని ఢీకొట్టాడు. బైక్‌పై నుంచి ఎగిరిపడ్డ ప్రశాంత్ తలకు బలమైన గాయం కావడంతో తీవ్రరక్తస్రావమై అక్కడికక్కడే మరణించాడు. కొడుకు మరణవార్త విన్న తల్లిదండ్రులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొన్నారు. రక్తపు మడుగులో ఉన్న కొడుకు శవాన్ని చూసి గుండెలవిసేలా రోదించిన తీరు స్థానికులను కలిచివేసింది. కాగా, ప్రమాదం జరిగిన విషయాన్ని తెలుసుకున్న పెద్దపల్లి ఎస్ఐ-2 మల్లేశ్, బసంత్‌నగర్ ఎస్ఐ స్వామి ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ప్రశాంత్ తండ్రి పోచం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు బసంత్‌నగర్ ఎస్ఐ స్వామి తెలిపారు.

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎస్‌బీహెచ్ మేనేజర్

చలివేంద్రం ప్రారంభం

కమాన్‌పూర్, ఏప్రిల్ 12: వేసవి దృష్ట్యా ప్రజల దాహార్తి తీర్చడానికి మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో చలివేంద్రం, అంబలి, మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా, శుక్రవారం కమాన్‌పూర్ ఎస్‌బీహెచ్ మేనేజర్ బీ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ చలివేంద్రానికి ఫ్రిడ్జ్‌ను తాటికొండ సుదర్శనం జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు అందజేశారు. నిత్యం చలివేంద్రంలో మధ్యాహ్నం అంబలి పంపిణీ చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో యువసేన వ్యవస్థాపకుడు జంగపల్లి శ్రీనివాస్, అధ్యక్షుడు సతీశ్, ఉపాధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, నాయకులు రంగు సత్యనారాయణ, నీలం శ్రీనివాస్, మేడగోని విజయ్, హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీశ్, మల్యాల శేఖర్, నరేశ్, జంగపల్లి రవి, పర్వతాలు, శ్రీనివాస్, సంతోష్ తదితరులున్నారు.

ఏబీవైఎం జిల్లా ఉపాధ్యక్షుడిగా బత్తుల లక్ష్మణ్ యాదవ్

పెద్దపల్లిరూరల్, ఏప్రిల్ 12: పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన బత్తుల లక్ష్మణ్ యాదవ్‌ను పెద్దపల్లి జిల్లా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేశం యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాగా, తన నియామకానికి సహకరించిన జిల్లా, మండల నాయకులకు లక్ష్మణ్‌యాదవ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. యాదవ సామాజిక వర్గం అభ్యున్నతికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, సంఘం బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

నేడు క్వార్టర్ల కౌన్సెలింగ్

గోదావరిఖని, ఏప్రిల్ 12: సింగరేణి ఆర్జీ-1 ఏరియా ఆర్‌సీవోఏ క్లబ్‌లో శనివారం క్వార్టర్ల కౌన్సెలింగ్ ఉంటుందని జీఎం చింతల శ్రీనివాస్ తెలిపారు. గోదావరిఖని పట్టణ అభివృద్ధి పనుల్లో భాగంగా శివాజీనగర్, హనుమాన్‌నగర్, గాంధీనగర్‌లలో నివాసం ఉంటున్న సింగరేణి క్వార్టర్లను తొలగిస్తామని, క్వార్టర్లు త్వరగా ఖాళీ చేసి కంపెనీ చివరి అవకాశంగా నిర్వహించే కౌన్సెలింగ్‌కు హాజరై వారికి నచ్చిన క్వార్టర్లను కేటాయిస్తామని పేర్కొన్నారు. ఇందులో సెక్టార్-1 క్వార్టర్లలో 29 క్వార్టర్లు, డీ టైపు, ఎస్‌టీ2, టీ2, ఎండీ, సెక్టార్-2లో 39 మందికి, ఎంసీ, సీ, ఎస్‌సీ2,లో 31 క్వార్టర్లకు కౌన్సెలింగ్ ఉంటుందని తెలిపారు.

'కంఫర్ట్'లో బాలల స్నాతకోత్సవం

కమాన్‌పూర్, ఏప్రిల్ 12: మండల కేంద్రంలోని కంఫర్ట్ గ్రామర్ పాఠశాలలో శుక్రవారం యూకేజీ విద్యార్థుల స్నాతకోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల వ్యవస్థాపకులు వినయ్, సౌమ్య మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా చిన్నారుల్లో స్ఫూర్తి పెంపొందుతుందన్నారు. అనంతరం చిన్నారులు సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

ధర్మారం, ఏప్రిల్ 12: నర్సింగాపూర్ గ్రామంలో సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం గ్రామ వీవో అధ్యక్షురాలు కనకం సునీత ప్రారంభించారు. కార్యక్రమంలో సెర్ప్ సీసీ ఏ అనిత, వీవోఏ జీ నర్మద, వీవో కార్యదర్శి తార తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఖని ఏసీపీ రమేశ్

డీజేలకు అనుమతి తప్పనిసరి

ఫర్టిలైజర్‌సిటీ, ఏప్రిల్ 12: ఫంక్షన్‌లకు డీజే పెట్టాలనుకుంటే ముందస్తుగా అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని గోదావరిఖని ఏసీపీ ఎం రమేశ్ తెలిపారు. శుక్రవారం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో గోదావఖని సబ్ డివిజన్ పరిధిలోని డీజే ఓనర్లు, ఆపరేటర్లకు నిర్వహించిన కౌన్సెలింగ్‌లో ఏసీపీ మాట్లాడారు. డీజే అనుమతి తీసుకున్న వారు రాత్రి 10గంటల్లోగా కార్యక్రమాన్ని